పాలకుర్తి వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు

WANTED విలేకరులు కావలెను
పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..
9866366702, 9963261745

సంపుటి : 01 | సంచిక : 109 | వరంగల్ | బుధవారం, 07 జనవరి 2026 | పేజీలు : 02




# రాష్ట్రంలో ప్రజా పాలన స్తంభించింది

## సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

### జనగామలో సర్పంచుల సన్మాన సభలో కేటీఆర్

పాలకుర్తి వాణి, జనగామ: జనగామ పట్టణంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యుల అభినందన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, జిల్లా కీలక నేతలు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, పల్లా సుందర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రికి ఏం తెల్వదు, మూటలు మోసుడు తప్ప ఏం తెల్వదని, నీళ్ల గురించి కేసీఆర్కి గోదావరి ఎక్కడుందో తెలియని రేవంత్ రెడ్డి పాఠాలు చెప్తాడని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయిపోయిందని, ఇంకా మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రైతుల పరిస్థితులు ఎలా తయారయ్యాయో ఆలోచించాలని, యూరియా కోసం చలిలో ఎదురు చూస్తున్నారన్నారు. తెలంగాణను 60 సంవత్సరాల పాటు రాచిరంపాలు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో పరాభవం తప్పదన్నారు. ఎన్నికల హామీలు గాలికి వదిలేసారని ఆరోపించారు.

కారు గుర్తు కనిపిస్తే కేసీఆర్ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న ఆలోచనతోనే ఓటు వేసి గెలిపించుకుందామన్నారు. గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పనిచేయాలన్నారు. ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులు చేసినా, ఒత్తిడులకు గురిచేసినా పార్టీ కోసం నిలబడిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు తెలిపారు. జనగామ ర్యాలీ చూస్తే కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు అనిపించిందని, ప్రజలు గులాబీ జెండాను చూసి చప్పట్లు కొడుతుంటే సంతోషం అనిపించిందన్నారు. కాళోజీ మాటలు గుర్తొచ్చాయని, కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని, తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకున్నా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి కడియం రేవంత్ రెడ్డితో కలిశాడన్నారు. మాకు నిబద్ధత కలిగిన కార్యకర్తలు ఉన్నారు. కార్యకర్తలు 150 మంది సర్పంచులను గెలిపించారని, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, రాణి రుద్రమదేవి పుట్టిన గడ్డ ఇది అని అన్నారు.










2 లో

## సీఎంకు ఆహ్వానం



## పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి

### కలెక్టర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సందర్శన

**పాలకుర్తి వాణి, జనగామ:** వివిధ రకాల రోగాలతో ఇబ్బంది పడుతూ వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించి, వారి మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వైద్య అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి, ఆసుపత్రిలోని ల్యాబ్లను, సీటి స్కానింగ్ గదిని, ప్రత్యేక వైకల్య గుర్తింపు, కార్డు (UDID) కేంద్రం, ప్రత్యేక సామర్థ్యాల మూల్యాంకన కేంద్రం, డయాలసిస్ యూనిట్, జనరల్ వార్డును కలియ తిరిగారు. అలాగే ఆసుపత్రిలో పై అంతస్తులో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం పనుల కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డియంఈ డా.వి. రాజలింగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె. మల్లిఖార్జున రావు, ఆర్యంఓ డా.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి వాణి
epaper.palakurthivani.com
2
మన పల్లె.. మన ముచ్చట్లు | బుధవారం, 07 జనవరి 2026

# హిందువుల ఐఖ్యతే శ్రీరామరక్ష

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జనగామ జిల్లా పాలకుర్తిలోని శ్రీ సోమనాథ దేవాలయం ఆవరణంలో విశ్వ హిందూ పరిషత్ సమావేశం నిర్వహించారు. ధార్మిక, జాతీయ భావజాలం కలిగిన పలువురు ప్రముఖులతో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని నిర్మాణం చేసి, జిల్లా బాధ్యులు నూతన కార్యవర్గ సభ్యులకు కాషాయ కండువా కప్పి పరిషత్ లోకి స్వాగతం పలికారు. జిల్లా కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ.. సనాతన సంస్కృతి, ధర్మ పరిరక్షణ, ధార్మిక చైతన్యం, గోరక్ష, దేవాలయ పరిరక్షణ వంటి ఆధ్యాత్మిక సాంస్కృతిక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వధర్మాన్ని కాపాడుకోవడం కోసం విశ్వహిందూ పరిషత్ కృషి చేస్తుందని తెలిపారు. చైతన్య ధార్మిక కార్యక్రమంలో జిల్లా సహ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, జనగామ నగర అధ్యక్షులు డాక్టర్ అంబటి బాలరాజు, భజరంగ్ దల్ కోకన్వీనర్ శాయితేజ భార్గవ పాల్గొన్నారు. అనంతరం



నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తాళ్లపల్లి రత్నాకర్, ప్రధాన కార్యదర్శిగా కడార్ల భానుచందర్, కోశాధికారిగా మాదంశెట్టి భాస్కర్, ఉపాధ్యక్షులుగా చిలకమారి వరప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా కేశవమూర్తి, భజరంగ్ దళ్ కన్వీనర్ గా దుస్స శివకుమార్, కో కన్వీనర్ గుర్రం రమేష్, సత్సంగ్ ప్రముఖ్ గా చిక్మరం భరత్, ధర్మ ప్రచార ప్రముఖ్ గా బచ్చు వెంకటేశ్వర్లు, దేవాలయ పరిరక్షణ ప్రముఖ్ గా తమ్మి రాంబాబు, ప్రతాప్ రావు బాధ్యతలు స్వీకరించగా సమావేశంలో సోమేశ్వర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు కార్మెల్ విద్యార్థుల ఎంపిక

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ విద్యాలయానికి చెందిన విద్యార్థులు పలు అంశాల్లో సత్తా చాటుతున్నారు. 2026 జనవరి 7, 8, 9 తేదీలలో కామారెడ్డి జిల్లా నర్సంపల్లి విద్యానికేతన్ హై స్కూల్ లో నిర్వహించబడుతున్న రాష్ట్రస్థాయి ఇన్స్పైర్, సైన్స్ ఎగ్జిబిషన్ ఎంపికయ్యారు. కార్మెల్ కు చెందిన ఏ.కీర్తి, ఎల్.వర్షిత్ రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్ కి ఎన్నికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లిస్బెత్ తెలిపారు. ఆమె విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలని ప్రోత్సహించారు. విద్యార్థులతోపాటు గైడ్ టీచర్స్ వంశీకృష్ణ, భవాని పాల్గొననున్నారని ప్రిన్సిపల్ తెలిపారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**పాలకుర్తి వాణి, దూల్మిట్ట :** దూల్మిట్ట గ్రామంలోక మృతి చెందిన ఓ మిత్రుడి కుటుంబానికి చిన్ననాటి స్నేహితులంతా చేయూత నందించారు. గ్రామానికి చెందిన రామ్మోహన్ ఇటీవల మరణించగా చిన్ననాటి స్నేహితులు వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం, రూ.50 వేల సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ సుందరగిరి రామ్మోహన్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో కృష్ణ, పరశురాములు, మహేందర్ రెడ్డి, రాజేందర్, యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.





# సమ్మక్కసారలమ్మ జాతర రావాలని..

## సిఎం రేవంత్ కు మంత్రుల ఆహ్వాన పత్రిక

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ఈ నెల 28 నుంచి శ్రీ సమ్మక్క సారక్క జాతర మొదలవనంది. ఆసియా ఖండంలోని అతిపెద్ద ఆదివాసీ గిరిజన ఆధ్యాత్మిక వేడుక కూడా. ఈ మేడారం 'శ్రీ సమ్మక్కసారలమ్మ' మహాజాతరలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మేడారం ఆలయ పూజారులతో కలిసి అసెంబ్లీ ఛాంబర్లో జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం మేడారం మహా జాతర పోస్టర్ను సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

**మహా కుంభ మేళా మేడారం జాతర**

ఆసియా ఖండంలోనే గిరిజనుల పెద్ద జాతర
28.0.12026 సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలపైకి రాక
29.01.2026 చిలకలగుట్ట నుంచి గద్దెలపైకి చేరుకునే సమ్మక్క తల్లి
30.01.2026 భక్తుల మొక్కుల చెల్లింపు
31.01.2026 సాయంత్రం 6 గంటలకు అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగింపు



# డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను, డైరీ లను ఎంఈఓ పోతుగంటి నర్సయ్య తో కలిసి ఎంపీడీవో వి వేదావతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీఫ్ జిల్లా అధ్యక్షులు ఎండీ. శరీఫ్ మండల అధ్యక్షులు చిదురాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవగిరి సూర్యప్రకాష్ మండల బాధ్యుల కమలాకర్ అశోక్, మెహరున్నిసా, విజేందర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ప్రజాబాట

**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం విద్యుత్ శాఖ ప్రజాబాట కార్యక్రమం నిర్వహించింది. సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ అధ్యక్షతన విద్యుత్ శాఖ డీఈ హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మీటర్ తో మాత్రమే విద్యుత్ వినియోగించుకోవాలని, వ్యవసాయ మోటార్లకు 2 kvar కెపాస్టరు బిగించుకోవాలన్నారు. చలపతిరావు ఏడి, రమేష్ బాబు ఏఈ, నిహాల్ సబ్ ఇంజనీర్, ఉప సర్పంచ్ అన్నపురం వినోద్ పాల్గొన్నారు.






# కేటీఆర్ సభకు తరలిన టిఆర్ఎస్ శ్రేణులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** జిల్లా కేంద్రంలో కేటీఆర్ సర్పంచుల సన్మాన సభ కార్యక్రమానికి నియోజకవర్గ కేంద్రం నుంచి పెద్ద ఎత్తున టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. పార్టీ కార్యాలయం నుంచి చౌరస్తా వరకు మొదట పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341